# 3

# శారా కుమార్తెలు

**మూల వాక్యం:** 1 పేతురు 3:1–7.

అబ్రాహాము విశ్వాసులకు తండ్రి అయితే (ఆదికాండము 17:5; రోమా 4:11), శారా విశ్వాసులకు తల్లి (ఆదికాండము 17:16; యెషయా 51:2). ఆమె అబ్రాహాముతో కల్దీయుల ఊరునుండి వాగ్దాన భూమివరకును, దాన్ని అధిగమించి కూడా అడుగు వెంట అడుగు వేస్తునే ఉంది. దేవదూతలు ప్రత్యక్షమైనప్పుడు, వారికి ఆతిథ్యం చేయుటలో అబ్రాహాముతో ఆమె కలిసింది (ఆదికాండము 18:6). హెబ్రీ పత్రిక రచయిత ప్రకారం, ఇస్సాకు జన్మకు సంబంధించి అబ్రాహాము విశ్వాస ఫలితం ఎంతో శారా విశ్వాస ఫలితం కూడ అంతే: "విశ్వాసమునుబట్టి శారాయు వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడని యెంచుకొనెను గనుక తాను వయస్సు గతించినదైనను గర్భము ధరించుటకు శక్తిపొందెను" (హెబ్రీయులకు 11:11). తన భర్తవలెనే, శారాయు "అసలైన విశ్వాసం" గలదే.

పేతురు మొదటి పత్రికలో, అపొస్తలుడు వివాహమనే అంశంవైపు తిరిగి కొన్ని సూత్రాలను ఉదహరించగోరినప్పుడు, తన మనస్సుకు తట్టిన వ్యక్తి శారా:

> అటువలె పూర్వము దేవుని ఆశ్రయించిన పరిశుద్ధ స్త్రీలును తమ స్వపురుషులకు లోబడియుండుటచేత తమ్మును తాము అలంకరించుకొనిరి. ఆ ప్రకారము శారా అబ్రాహామును యజమానుడని పిలుచుచు అతనికి లోబడియుండెను. మీరును యోగ్యముగా నడుచుకొనుచు, ఏ భయమునకు బెదరకయున్నయెడల ఆమెకు పిల్లలగుదురు (1 పేతురు 3:5, 6).

"మీరు ఆమె పిల్లలగుదురు" అనే ప్రయోగం ఆదిమ గ్రీకునుండి అక్షరార్థమైన తర్జుమా. ఈ సంగతి అపొస్తలుడు స్త్రీలకు తెలిపినందున, "పిల్లలు" అనేది స్త్రీలకు వర్తింపజేయబడిందే – అంటే కుమార్తెలు అని. KJVలో "whose daughters ye are" అని ఉంది (NIVలో కూడ చూడు). ఈ పాఠంలో "శారా కుమార్తెల" సుగుణాలను ఆలోచించుదాం.

వివాహము, కుటుంబము అనే ముఖ్యమైన అంశాన్ని మనం చదువుతున్నాం. గృహము, వివాహము అనే అంశం మీద ఎప్పుడూ ఎక్కువ రచనలు లభ్యం కాలేదు. కాని సమస్యలతో కూడిన వివాహము, విచ్ఛిన్నమైన గృహములతో అధిక జనులు సతమతమౌతున్నారు. కుటుంబాలు లోపమన్నది లేని బైబిలు గ్రంథం వద్దకు మరలి రావాలి. మనకు ఆదర్శమైన భార్యలు, భర్తలు లోకం మీద మనస్సు నిలిపినవారైతే ఆపద తప్పదు. పేతురు విభిన్నమైన ఆదర్శాన్ని చూపాడు: శారా.

మన గత పాఠం భర్తలు తండ్రులకు సంబంధించింది. ఇది తల్లులకు, భార్యలకు సంబంధించింది: శారాకు పిల్లలుగా ఉండడానికి యిది పిలుపునిస్తుంది. నా జీవితంలో అనేకమంది శారా కుమార్తెలను ఎరిగే భాగ్యం లభించింది. 1 పేతురు 3:1–7పైన ఈ పాఠము, యిప్పటికే శారా కుమార్తెలుగానున్నవారికి అభినందన తెలుపునదైయుంటుంది – మరియు ఆమెవలె ఉండాలని యిది యొక హెచ్చరికయై ఉంటుంది. శారా కుమార్తెలకు ఉండే నాలుగు గుణగణాలను మనం ఆలోచన చేయబోతున్నాం.[1]

## వారు యిష్టపూర్వకంగా లోబడేవారు (3:1, 2, 4-6)

మొదటిది, శారా కుమార్తెలు తమ భర్తలకు యిష్టపూర్వకంగా లోబడేవారు – ప్రేమతో లోబడియుంటారు, మధురంగాను లోబడి ఉంటారు. మన మూల వాక్యం యిలా ఆరంభమౌతుంది, "అటువలె స్త్రీలారా, మీరు మీ స్వపురుషులకు లోబడియుండుడి; అందువలన వారిలో ఎవరైనను వాక్యమునకు అవిధేయులైతే, వారు భయముతో కూడిన మీ పవిత్ర ప్రవర్తనను చూచి, వాక్యము లేకుండనే తమ భార్యల నడవడివలన[2] రాబట్టబడవచ్చును" (1 వ.)

"Submissive to" (లోబడియుండడం) అనేది మిలిటరి పదం. దానికి అర్థం "to place under rank" కొన్ని వచనాల వెనుక "అదే విధానంలో" దేవునికి యిష్టపూర్వకంగా లోబడిన ప్రభువైన యేసు మాదిరిని సూచిస్తుంది:

> క్రీస్తుకూడ మీకొరకు బాధపడి, మీరు తన అడుగుజాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరియుంచిపోయెను. ఆయన పాపము చేయలేదు; ఆయన నోటను ఏ కపటమును కనబడలేదు. ఆయన దూషింపబడియు బదులు దూషింపలేదు; ఆయన శ్రమపెట్టబడియు బెదిరింపక, న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి తన్ను తాను అప్పగించుకొనెను (1 పేతురు 2:21–23).

ముందు పాఠంలో గమనించినట్లుగా, లోబడడమనేది ఒకడు అధికుడు మరొకడు అధముడు అనేదానితో నిమిత్తం లేదు. (యేసు దేవునికంటె విలువలో గుణములో తక్కువయని ఎవడూ అనుకోడు.[3]) మన మూల వాక్యంలో, "జీవమను కృపావాక్యములో భార్యభర్తలు సహ భాగస్థులు" – పాలివారు అని పేతురు నొక్కి చెప్పాడు (3:7; KJV); ఒకరు మరొకరికంటె ముఖ్యమైనవారు కారు. లోబడడానికిని అధికుడు అధముడు అనేదానికిని సంబంధం లేదు; దేవుని చిత్తాన్ని గౌరవించడంతో అది సంబంధం కలిగియుంది. "మీరిట్లు యుక్తప్రవర్తనగలవారై, అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయుట దేవుని చిత్తం" (2:15). మనకు మేలైనదేదో దేవుడు ఎరుగునని నమ్మి, క్రీస్తువలె మనం దేవుని ఏర్పాటుకు లోబడాలి.[4]

మొత్తం మీద పేతురు చర్చనీయాంశం హింసింపబడడమైయున్నందున, క్రైస్తవురాలైన భార్య క్రైస్తవేతర భర్తకు వివాహితురాలైయుండి – అతడు "వాక్యమునకు అవిధేయుడై యుండగా" – భార్య భర్తకు లోబడియుండాలనే సూత్రం వివాహాలన్నిటికి వర్తిస్తుంది. ఆదికాండము 3లో దేవుడు స్త్రీతో "నీ భర్తయెడల నీకు వాంఛ కలుగును; అతడు నిన్ను

ఏలునని చెప్పెను" (16 వ.). క్రొత్త నిబంధనలో, "దేవునివాక్యము దూషింపబడ కుండునట్లు, యౌవనస్త్రీలు తమ భర్తలకు లోబడియుండి తమ భర్తలను శిశువులను ప్రేమించువారును" అయ్యుండవలెనని వృద్ధ స్త్రీలు యౌవన స్త్రీలకు ఉపదేశించాలని ఆదేశించింది (తీతు 2:5). ఎఫెసీయులకు 5, కొలొస్సయులకు 3లో ఈ అంశాన్ని గూర్చి పౌలు ఉపదేశించినట్టు ముందుగా చూచాం.[5]

1 పేతురు 3లో ప్రస్తావింపబడిన విధేయత కేవలం బహిరంగమైనది మాత్రమే గాక, లోబడే స్వభావం యొక్క ప్రతిఫలమైయుంది. 2వ వచనం "పవిత్ర ప్రవర్తనను" గూర్చి మాట్లాడుతుంది. "సాధువైనట్టియు మృదువైనట్టియునైన గుణమును" గూర్చి 4వ వచనం సూచిస్తుంది. తాను మాట్లాడుతున్న స్వభావాన్ని ఉదహరించడానికి పేతురు శారావైపు తిరిగాడు:

> అటువలె పూర్వము దేవుని ఆశ్రయించిన పరిశుద్ధ స్త్రీలును తమ స్వపురుషులకు లోబడియుండుటచేత తమ్మును తాము అలంకరించుకొనిరి. ఆ ప్రకారము శారా అబ్రాహామును యజమానుడని పిలుచుచు అతనికి లోబడియుండెను. మీరును యోగ్యముగా నడుచుకొనుచు, ఏ భయమునకు బెదరకయున్నయెడల ఆమెకు పిల్లలగుదురు (5, 6 వచనాలు).

("Lord") "యజమానుడు" అనే పదం భర్తకు వర్తింపజేయబడినప్పుడు అది వింతగా తోస్తుంది. అయితే శారా దినాల్లో[6] గౌరవపదమైన ఆ పదం ఉపయోగించబడింది. ఆమె కుమారుని కంటుందనే వాగ్దానం విన్నప్పుడు శారా – "నేను బలము ఉడిగిన దాననైన తరువాత నాకు సుఖము కలుగునా? నా యజమానుడును వృద్ధుడైయున్నాడు గదా అని తనలో నవ్వుకొనెను" (ఆదికాండము 18:12). 1 పేతురు 3:6 మూల భాషలో, "పిలుచుచు" అనే పదం కొనసాగించే కార్యాన్ని సూచిస్తుంది: శారా అబ్రాహామును "యజమానుడు" ("lord") అనే పిలుపును కొనసాగిస్తునే ఉంది.

అంటే శారా వెన్నెముక లేనిదని, దేవురించునదని (భయముతో వంగియుండునదని) దాని అర్థమా?[7] ఆమె మనస్సు లేనిదనిగాని, తన సొంత అభిప్రాయాన్ని, యిష్టాన్ని వ్యక్తపరచునది కాదని దాని అర్థమా? కాదు. *బైబిలు స్త్రీలు అందరిలో*, Edith Deen యిలా అన్నాడు,

> శారా అబ్రాహాముల మధ్య రమ్యమైన నమ్మిక, నిజమైన వాత్సల్యము నిలిచియుందనే వాస్తవం తాను లేని సమయంలో ఆమె తమ యింటివారిమీద కలిగియున్న అధికారంలో తెలియబడుతుంది. అతడు ఆమెను తనకు సమానురాలుగా గుర్తించాడు. తక్కువైన పాత్రకు ఆమె ఎన్నడు తన్ను లోబరచుకొనలేదు సరిగదా అబ్రాహాము కూడ దాన్ని ఎన్నడూ కోరలేదు.[8]

Deen మాట్లాడుతున్నదానికి ఉదాహరణకొరకు ఆదికాండం 21 త్రిప్పు. శారా కుమారుడైన ఇస్సాకు పాలు విడిచిన సందర్భంగా అబ్రాహాము గొప్ప విందు చేయించాడు (8 వ.). విందు సమయంలో, హాగరువలన పుట్టిన అబ్రాహాము పెద్ద కుమారుడైన ఇష్మాయేలు తన కుమారుని హేళన చేస్తున్నాడు (9 వ.), అది ఆమెను బహుగా

బాధించింది. "ఈదాసిని దీని కుమారునిని వెళ్లగొట్టుము; ఈ దాసి కుమారుడు నా కుమారుడైన ఇస్సాకుతో వారసుడైయుండడని" అబ్రాహాముతో అన్నప్పుడు ఆమె కన్నులు మెరిసాయని నేను తలంచుతాను (10 వ.). ఆమె మనవి విషయంలో అబ్రాహాముకు విచారం కలిగింది (11 వ.); కాని, దేవునిచే ప్రోత్సహింపబడినవాడై, శారా చెప్పినట్టే అబ్రాహాము చేశాడు (12-14 వచనాలు).

శారా గట్టి మనిషి, కాని అబ్రాహాము తన యింటి యజమానుడుగా ఆమె గుర్తించి, ప్రేమ పూర్వకంగాను, యిష్ట పూర్వకంగాను అతనికి లోబడియుంది. తన భార్య దానికి అనుమతించకుంటే ఏ పురుషుడును ఆ కుటుంబానికి శిరస్సైయుండ వీలుండదు.[9]

ఈ విషయాన్ని మనం విడువక ముందు, "వాక్యం లేకుండగనే" (1 వ.) క్రైస్తవేతర భర్తలు క్రైస్తవులైన భార్యల నడవడివలన రాబట్టబడవచ్చును అనే పేతురు యొక్క ప్రతిపాదనను ఆలోచించు. "వాక్యము లేకుండగనే" అనే KJV దేవుని వాక్యం లేకుండగనే వారు రాబట్టబడవచ్చుననే ఎంఫసిస్ విడిచిపెట్టుతుంది. ఏదియెలాగున్నా, మన మార్పు పొందే విధానంలో దేవుని వాక్యము యొక్క స్థానాన్ని గూర్చి గతంలో పేతురు నొక్కి చెప్పాడు: "మీరు క్షయబీజమునుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవునివాక్య మూలముగా అక్షయబీజమునుండి పుట్టింపబడినవారు ... మీరు సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్రపరచుకొనినవారైయుండి ..." (1 పేతురు 1:22, 23). రక్షణకు దేవుని వాక్యము అవసరము.

"ఒక్క మాటయు లేకుండగనే" అనే తర్జుమాను మూల వాక్యపు సాక్ష్యం యిష్టపడుతుంది. "భార్య యొద్దనుండి ఒక్క మాటైనను లేకుండగనే" అని దీని అర్థం కావచ్చు: అంటే, క్రైస్తవుడవ్వాలని ఆమె తన భర్తయెడల అలుకచేయకుండగనే. "వాక్యము" అనేది దేవుని వాక్యము కావచ్చు లేదా భార్య మాట అనేది కావచ్చు. ఏదియేమైనప్పటికిని పాఠం మాత్రం ఒక్కటే. గతంలో, దైవ ప్రేరేపితమైన సందేశాన్ని ఆలకింప నిరాకరించినా, నిరీక్షణ యింకా నిలిచేయుంది: నమ్మకమైన తన క్రైస్తవ భార్య యొక్క నడవడికచేత అతడు రాబట్టబడవచ్చు. "తర్కింపబడేదానికంటెను శ్రేష్ఠంగా క్రైస్తవ్యం ప్రదర్శింపబడ వచ్చునని ఎవరో అన్నారు"; "పెదవులకంటెను జీవితం ఎక్కువ అనర్గళమైయుంది."

## వారికి పూర్తిగా గౌరవముంది (3:2-5)

రెండవది, శారా కుమార్తెలకు మిక్కిలిగా ఉదారమైన గౌరవముంది. భార్య యొక్క "పవిత్ర ప్రవర్తనను" గూర్చి 2వ వచనం మాట్లాడుతుంది. "The purity ... of your lives" అని NIV అంది. "ప్రవర్తనయందు భయభక్తులుగలవారై యుండవలెననియు దేవునివాక్యము దూషింపబడకుండునట్లు, యౌవనస్త్రీలు తమ భర్తలకు లోబడియుండి తమ భర్తలను శిశువులను ప్రేమించువారును స్వస్థబుద్ధిగలవారును పవిత్రులును ఇంట ఉండి పని చేసికొనువారును మంచివారునైయుండాలని" సూచించినప్పుడు పౌలు అదే విషయాన్ని సూచించాడు (తీతు 2:5).

సహజ సిద్ధం కాని అలంకరణలను మానివేయమని క్రైస్తవ స్త్రీలకు తెలిపినప్పుడు

"పవిత్ర ప్రవర్తన" అని తాను అన్న విషయాన్ని పేతురు ఉదహరించాడు: "జడలు అల్లుకొనుటయు, బంగారునగలు పెట్టుకొనుటయు, వస్త్రములు ధరించుకొనుటయునను వెలుపటి అలంకారము మీకు అలంకారముగా ఉండక, ..." (3 వ.). NASBలో తర్జుమాదారులు "merely" అనే మాట తగిలించారు – పేతురు మాటలు పూర్తి నిషేధాన్ని ఉద్దేశించలేదని సూచించడానికి.[10] కాని, ఆది మూల వాక్యం అక్షరార్థంగా – "జడలు అల్లుకొనుటయు, బంగారునగలు పెట్టుకొనుటయు, వస్త్రములు ధరించుకొనుటయునను వెలుపటి అలంకారము మీకు అలంకారముగా ఉండక" అని ఉంది.[11]

పేతురు మాట్లాడుతుందేమో గ్రహించడానికి యెషయా 3:16–25 చదువు, అపొస్తలుడు వివరించిన మూడు రకాలను చుట్టి వస్తుంది: ఆడంబరమైన కేశాలంకరణ, ఆభరణాలు, వస్త్రధారణ. "సౌందర్య సాధనాలలో" యెషయా వీటిని చేర్చుతున్నాడు:

> ... గల్లుగల్లుమను వారి పాద భూషణములను సూర్యబింబ భూషణములను చంద్రవంకలను భూషణములను కర్ణభూషణములను కడియములను నాణెమైన ముసుకులను కుల్లాయీలను కాళ్ల గొలుసులను ఒడ్డాణములను పరిమళ ద్రవ్యపు బరిణెలను రక్ష రేకులను ఉంగరములను ముక్కు కమ్ములను ఉత్సవ వస్త్రములను ఉత్తరీయములను పైటలను సంచులను చేతి అద్దములను సన్నపునారతో చేసిన ముసుకులను పాగాలను శాలువులను ... (18–23 వచనాలు).

పేతురు మాటలలోని అంతర్ దృష్టిని పొందడానికి మరో మార్గం ధనవంతులు, కీర్తిగలవారి అలంకరణకు సంబంధించి ప్రచురించబడిన ఫోటోలను చూడు వారిలో ఎక్కువమంది చేసే అలంకరణ.

శారా కుమార్తెలు అలంకరణలకు బానిసలైనవారు కారు. వారీలోక మర్యాదను అనుసరింపరు (రోమా 12:2), కాని ప్రాథమిక నమ్రతకు, గౌరవానికి వారు ప్రాధాన్యత నిస్తారు. వారి అలంకరణ ఈ విధంగా వర్ణించబడింది:

> ... సాధువైనట్టియు, మృదువైనట్టియునైన గుణమను అక్షయాలంకారముగల మీ హృదయపు అంతరంగ స్వభావము మీకు అలంకారముగా ఉండవలెను; అది దేవుని దృష్టికి మిగుల విలువగలది. అటువలె పూర్వము దేవుని ఆశ్రయించిన పరిశుద్ధ స్త్రీలును తమ స్వపురుషులకు లోబడియుండుటచేత తమ్మును తాము అలంకరించుకొనిరి (4, 5; 1 తిమోతి 2:9, 10 వచనాలు కూడ చూడు).

శారా కుమార్తెలు బాహ్యమైన రూపును పూర్తిగా పట్టించుకోరని దాని అర్థం కాదు. 3వ వచనాన్ని NASB యిలా తర్జుమా చేసింది, "And let not your adornment be merely external."[12] "మీ అలంకారము కేవలము ప్రకటించునదిగా ఉండనీయకుడి." శారా అనే పేరుకు "రాజకుమారి" అని అర్థం. సౌందర్యంలోను, నడవడిలోను ఆమె రాకుమారియే. అబ్రాహాము ఐగుప్తునకు వెళ్లినప్పుడు, "[ఆమె] మిక్కిలి సౌందర్యవతియయి యుండుట ఐగుప్తీయులు చూచిరి" (ఆదికాండము 12:14). తన భర్త యొక్క పరివారంతో శారా పయనిస్తున్న దృశ్య చిత్రాన్ని Edith Deen చిత్రించాడు:

> చూపులకు “మిక్కిలి సౌందర్యవతి” అనే దానికంటె బైబిలు రికార్డు ఎక్కువైన వివరాలు యివ్వకపోయినా,[13] పలు వర్ణనలతో మిళితమైన ప్రత్యేకపు దుస్తులు ధరించుకొని, ప్రాచీన యజమానులకు ఎరుకైె వెచ్చగనుండి ఎరుపులు, నీలి వర్ణములతో చేయబడినవై యుండవచ్చు. అందమైన కురులతో కూడిన తలవెంద్రుకలు మిక్కిలి సొగసైన ఒలీవ చర్మం, ఎరుపు పెదవులు చెక్కెళ్లు సుందరంగా అమర్చబడిన కన్నులు చిరునవ్వుతో మెరుస్తాయి, రూపం హుందాగాను కళగాను ఉంటుంది.[14]

దాదాపు 70 సంవత్సరాల ప్రాయంలో సయితం పురుషులు యింకా ఆమె వెంటపడు తున్నారని చదువుతుంటే Deen అంచనాతో నేను అంగీకారానికి మొగ్గు చూపుతున్నాను.[15]

శారా కుమార్తెలు తమ రూప ప్రకటన విషయం అక్కరలేనివారు లేక పట్టించుకోని వారని 1 పేతురు 3:3–5 అన్నట్టయితే, దీని అర్థమేమి? దాని అర్థమేమంటే, తన శీలాన్ని హెచ్చు చేసికొనడానికి గాను కృత్రిమ సాధనాల మీద ఆధారపడరు. దానికి బదులు వారి శీలమే వారి సౌందర్యాన్ని హెచ్చిస్తుంది. గౌరవంతో వారు నడుస్తారు మాట్లాడతారు.

“అలంకారము” అనే పదం “cosmetics” అని అర్థమిచ్చే గ్రీకు పదంనుండి వచ్చింది. అంగడిలో కొనే సౌందర్య సాధనాలు యివ్వలేని ‘‘అంతరంగపు’’ అలంకారంవలన శారా కుమార్తెలు అందగత్తెలుగా ఉంటారు.[16]

## వారికి అంతరంగపు అలంకారముంటుంది (3:3-6)

శారా కుమార్తెల యొక్క మూడవ గుణలక్షణాన్ని పేతురు యొక్క ప్రతిపాదనలు తెలుపుతాయి: వారికి అంతరంగపు వాడబారని సౌందర్యముంటుంది.

“జడలు అల్లుకొనుటయు, బంగారునగలు పెట్టుకొనుటయు, వెలగల వస్త్రములు ధరించుటయు” అనువాటిని సంపూర్ణంగా నిషేధించదు; అలాగైతే బట్టకట్టుకొనడమే స్త్రీలకు తప్పు అయ్యుంటుంది. అయితే, స్త్రీల యొక్క జీవితాల మీద ఈ లేఖన భాగం నొక్కి చెప్పుతుంది. శారా కుమార్తెలు బాహ్యమైన రూపం మీద కాక, *అంతరంగపు వ్యక్తిమీద ఎక్కువ దృష్టి నిలుపుతారు:* “వెలుపటి అలంకారము మీకు అలంకారముగా ఉండక, సాధువైనట్టియు మృదువైనట్టియునైన గుణమను అక్షయాలంకారము … మీకు అలంకారముగా ఉండవలెను” (3, 4 వచనాలు), మనుష్యులు చూచినట్టు దేవుడు చూడడని వారెరుగుదురు. “మనుష్యులు పై రూపమును లక్ష్యపెట్టుదురు గాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టును” (1 సమూయేలు 16:7బి).

సాధువైనట్టియు మృదువైనట్టియు అంతరంగ స్వభావము దేవుని దృష్టికి మిగుల విలువగలది గనుక శారా కుమార్తెలు *దేవుని ఆనందింపజేయడంలో ఎక్కువ శ్రద్ధ కలిగియుంటారు* (1 పేతురు 3:4). పూర్వమందున్న “పరిశుద్ధ స్త్రీల” నిరీక్షణ దేవుని మీదనే నిలుపుకుంటారు (5 వ.). శారావలె, “వారు యోగ్యమైనదాన్ని” జరిగిస్తారు (6 వ.).

ఒక స్త్రీ యొక్క ప్రాధాన్యతలు భౌతికమైనవి కాక ఆత్మసంబంధమైనవైనప్పుడు, కనీసం రెండు విధములైన ఫలితాలు వస్తాయి. 6వ వచనం చివర సంగ్రహించిన

మాటల్లో మొదటి ఫలితం గుప్తం చేయబడింది: "ఏ భయమునకు బెదరకయున్నయెడల"[17] "భయము" అనేదానికి ఈ లేఖన భాగంలో రెండు పదాలు ఉపయోగించబడ్డాయి: "భయపడుట" అనే అర్థమిచ్చే మామూలు గ్రీకు పదంనుండి మొదటిది తర్జుమా చేయబడింది. "భయపెట్టు" అని అర్థమిచ్చే నామవాచక రూపంనుండి రెండవది తర్జుమా చేయబడింది. రెండవ పదం బెదరిపోవడం, వణకే భయం, భీతిల్లడం అక్షరార్థంగా, "ఏ భయమునకు బెదరక."

"నేను చెప్పినట్టు నీవు చేసినట్టయితే, దేనిచేతను నీవు భయపెట్టబడవు" అనే హామీ యివ్వడానికే రెండు పదాలు ఉపయోగించి నొక్కి చెప్పడం జరిగింది. ఈ పత్రికలో పేతురు నొక్కి చెప్పేదాన్ని ఆలోచిస్తే, "హింసనుండి మీరు భయపడవలసిందేమీ లేదు" అన్నట్టుంది. అంతరంగ పురుషుడే మన అక్కరగా నిలిచియున్నట్టయితే, బాహ్యమైనవాడు కాకుంటే, "ఆత్మను చంపనేరక దేహమునే చంపువారికి మనం ఎందుకు భయపడాలి" (మత్తయి 10:28)? "అవిశ్వాసులైన మీ భర్తలనుండి మీరు భయపడవలసింది ఏమీ లేదు" అని అతడు చెప్పియుండవచ్చు.

ఆ ప్రత్యేకమైన పరిస్థితిని దాటి కూడ వర్తింపచేయవచ్చు. దేవుడు తమతో ఉన్న సంగతి శారా కుమార్తెలు ఎరుగుదురు గనుక, వారెట్టి పరిస్థితులలోనూ భయపడరు. వారు కీర్తన రచయిత మాటలు ప్రతిధ్వనింపజేయగలరు: "యెహోవా నా పక్షముననున్నాడు నేను భయపడను నరులు నాకేమి చేయగలరు?" (కీర్తన 118:6; కీర్తన 56:4; హెబ్రీయులకు 13:6లను కూడ చూడు).

భార్య మరియు తల్లికి గల ప్రాధాన్యత కేవలం లౌకికంగా కాక ఆత్మసంబంధమైనదై ఉంటే, రెండవ ఫలితం కనిపిస్తుంది: ఉన్నతమైన అంతరంగ సౌందర్యం ఆమెకుంటుంది, కాలము దాన్ని తుడిచివేయలేదు, అది కేవలం హెచ్చు చేస్తుంది. మా "తలిదండ్రులు" ఇద్దరు "ప్రకృతి తల్లి" మరియు "కాలమనే తండ్రి" – రూప సౌందర్యంతో మాత్రమే నిలువకుండ చూస్తారు. లోషన్లు, కాస్మెటిక్స్, మస్సాజెస్[18] కొంతవరకే చేయగలవు. దీర్ఘ కాలం బ్రదికితే ముడతలు, వడలిపోవడాలు తప్పవు.

శారా కుమార్తెలకు లలిత రూపం, నున్నని చర్మం వంటివాటికి ఏ ప్రాముఖ్యత ఉండదు. వారు అంతరంగ రూపానికే ప్రాధాన్యతనిస్తారు. వెలుపల చేసుకొనే సింగారం షోకులవలన వారి సౌందర్యం పెచ్చు కాదుకాని వారి అంతరంగపు వ్యక్తిత్వంనుండి వాడని సౌందర్యం దేవుని దృష్టికి మిగుల విలువగలదై సాధువైనట్టియు మృదువై నట్టియునైన స్వభావం కలుగుతుంది. దేవునియందు నిరీక్షణ ఉంచుకొనిన పూర్వమందలి పరిశుద్ధ స్త్రీలు తమ్మునుతాము యిలా అలంకరించుకున్నారు. "సాధువైనట్టియు మృదువైనట్టియునైన గుణమను అక్షయాలంకారము గల మీ హృదయపు అంతరంగ స్వభావము మీకు అలంకారముగా ఉండవలెను; అది దేవుని దృష్టికి మిగుల విలువగలది. అటువలె పూర్వము దేవుని ఆశ్రయించిన పరిశుద్ధ స్త్రీలును తమ స్వపురుషులకు లోబడి యుండుటచేత తమ్మును తాము అలంకరించుకొనిరి" (1 పేతురు 3:3–5ఎ; NIV).

## వారు ప్రేమపూర్వకంగా గౌరవించబడ్డారు (3:7)

చివరిగా, శారా కుమార్తెలు ప్రేమ పూర్వకంగా గౌరవించబడినట్టు మన మూల వాక్యం ప్రకటిస్తుంది:[19] "అటువలెనే పురుషులారా, జీవమను కృపావరములో మీ భార్యలు మీతో పాలివారైయున్నారని యెరిగి,[20] యెక్కువ బలహీనమైన ఘటమని భార్యను సన్మానించి, మీ ప్రార్థనలకు అభ్యంతరము కలుగకుండునట్లు, జ్ఞానము చొప్పున వారితో కాపురము చేయుడి" (7 వ.).[21] "అటువలెనే" అనే మాట గమనించు: భార్యలకును, భర్తలకును మార్గం ఒక్కటే. ప్రతి వివాహానికి "అంగీకారము గల భార్యలు" "ఘనత గల భర్తలు" కావాలి.

భర్త "తన భార్యను ఘనంగా చూడాలని" NASB ఉపదేశిస్తుంది. "Grant her[his wife] honor." "Treat them with respect" అని NIV అంది. NASBలో "honor" సన్మానం అని తర్జుమా చేయబడిన గ్రీకు పదంలో respect అనే పదం చేర్చబడింది (KJVని కూడ చూడు), అయితే ఈ పదంలో అంతకంటె ఎక్కువ చేర్చబడియుంది. గత అధ్యాయంలో క్రీస్తు గురించి చెప్పేటప్పుడు, నిరాకరించిన మూల రాయి అన్న పదం "precious" అని తర్జుమా చేయబడింది (2:6, 7; NASB, KJV, NIV చూడు). వారు మనకు ప్రశస్తమైనవారని భర్తలుగా మన భార్యలకు తెలియనిద్దాం!

"బలహీనమైన ఘటము" అనేదాన్ని గూర్చి గౌరవింప తగినది కాదు అనే భావాన్ని కొందరు ఆపాదించే అవకాశమున్నందున, యిక్కడ కొన్ని మాటలు చెప్పవలసియుంది. "బలహీనమైన" అనేది కేవలం భౌతికమైన బలాన్ని గూర్చి మాత్రమే పలుకబడింది. మినహాయింపులు ఉండగా, రూలు ప్రకారం భర్త తన భార్య[22] కంటె బలవంతుడై యుంటాడు – భార్యలను కాపాడి వారి విషయమై శ్రద్ధ చూపవలసిందిగా పేతురు ఈ వాస్తవాన్ని ఉపయోగించాడు. "బలహీనము" అంటే "పనికిమాలినదని" కాదు. మా కుటుంబం మూర్, ఓక్లహోమాలో ఉన్నప్పుడు, ప్రతి ఉదయము నా పనులలో ఒకటి పందులను మేపడం. ఈ పనికి నేను అయిదు గాలన్ల బక్కెట్టును ఉపయోగించేవాడిని. పని ముగించిన తరువాత, ఆ బక్కెటు ఉంచే స్థలానికి 20 అడుగులో ఎంతో దూరం విసరివేసేవాడిని. ఇంటిలో మా తల్లిగారి వాజులుండేయి. వాజులను అలా విసరివేస్తే అవి ఉండవు. అవి దూరంగా విసిరేసిన తుప్పుపట్టిన బక్కెటుకంటె "బలహీనమైనవి." అదే సమయంలో, వీనికంటె ఎంతో విలువైనవి. మన భార్యలు మనకు ఎంత విలువైనవారో భర్తలమైన మనం వారికి తెలియజేయాలి.

శారా గౌరవించబడి ప్రేమించబడింది – ఆలాగే ఆమె కుమార్తెలు కూడ. అనేకులైన ఆమె కుమార్తెలవలె, ఇస్సాకు యొక్క జననమునందు "జీవమను కృపావరములో" ఆమె తన భర్తతో "పాలుగలదైయుంది" (కీర్తన 127:3), ఆత్మసంబంధంగా దేవుని మార్గమును అనుసరించుటయందు (1 పేతురు 1:4). ఆమె జీవితంలోని అనేక సంఘటనలలో అబ్రాహాము ఆమెను ప్రేమించి గౌరవించాడనేది వాస్తవం. హాగరు విషయంలో అతడు ఆమె కోర్కెను గౌరవించాడు (ఆదికాండము 16:6; ఆదికాండము 21:10, 14లను కూడ చూడు). అనేక సందర్భాలలో తన యింటివారిని లక్ష్యపెట్టడంలో అతడు ఆమెయందు నమ్మికయుంచాడు. ఆమె 127[23] ఏండ్ల ప్రాయంలో మృతి పొందినప్పుడు

అతడు ఆమె నిమిత్తము విలపించాడు (ఆదికాండము 23:1–20).

ఆలాగే నేడును శారా కుమార్తె ప్రేమించి గౌరవించబడాలి. భర్తలకు “మేలు దొరికినట్టును,” “యెహోవావలన అనుగ్రహము పొందినట్టును” గ్రహించాలి (సామెతలు 18:22). ఆమె అభినందించబడవలసినట్టు అభినందింపబడితే, “ఆమె కుమారులు లేచి ఆమెను ధన్యురాలందురు” (సామెతలు 31:28).

## ముగింపు

ఈ పాఠం యొక్క ఉద్దేశం మొదటిగా, యింతకు ముందే శారా కుమార్తెలుగా సిద్ధపడినవారిని ఘనపరచడం. శారా యొక్క ప్రతి కుమార్తెను దేవుడు దీవించును గాక! నీవు అందమైనదానవు, మేము నిన్ను ప్రేమిస్తున్నాం.

శారా కుమార్తెలు కావలసినవారికి ఈ పాఠం హెచ్చరికగా ఉండడానికి కూడ ఉద్దేశింపబడింది. నీవు వారిలో ఒకదానవా? “యోగ్యముగా నడుచుకొనుదానవైతే,” క్రైస్తవ స్త్రీగా నీవును ఆమె కుమార్తెవని మన లేఖన భాగం ప్రకటించింది. నీవు క్రైస్తవురాలిగా కాగోరుతున్నావా? దారితప్పిన క్రైస్తవురాలిగా నీవు పునరుద్ధరింపబడవలసియుందా? నీవు “యోగ్యమైనది చేయగోరినట్టయితే,” మరొక దినం కొరకు వేచియుండకు![24]

సూచనలు

[1]కీలకమైన సూత్రాలు ఈ వరుస అంతటిలో రిపీట్ చేయబడ్డాయి. పురుషుడు శిరస్సైయుండడం, భార్య లోబడియుండడం, ఉభయుల గౌరవం. ఈ సూత్రాలకు సంబంధించిన ప్రాథమిక సత్యాలను యింకా ఎక్కువగా గట్టిగా నొక్కి చెప్పలేం. తిరిగి అనడంవలన మనం నేర్చుకుంటాం. [2]KJVలో “conversation” అని ఉంది. King James కాలంలో “conversation” అనే పదానికి నేడున్న అర్థానికంటె భిన్నమైన అర్థముండేది. NKJVలో “conduct” అని ఉంది. [3]ఫిలిప్పీయులకు 2:5, 6 చూడు. [4]నీవు కావాలనుకుంటే, గృహము పట్ల దేవుని సంకల్పము అత్యంత శ్రేష్ఠమైనది: ఇంటికి ఒకే ఒక శిరస్సు ఉంటాడు, అతడు భర్త. ఇక్కడ ఒక ఉదాహరణ ఉంది: రెండు తలలు గల జంతువు ఉండదు, తల లేనిది చచ్చినదైయుంటుంది. [5]ఎఫెసీయులకు 5, కొలొస్సయులకు 3లో సంబంధిత భాగాలను రివ్యూ చేయగోరవచ్చు. [6]“యజమానుడు” అంటే “అధికారిగా ఉన్నవాడు.” లేఖనాల్లో ఈ పదం సాధారణంగా దేవునికి, క్రీస్తుకును వర్తింపజేయబడింది. కొన్నిసార్లు అయితే అధికారంలో ఉన్నవారికి వర్తింపజేయబడింది (మత్తయి 18:25లో ఉన్నట్టు). [7]నీ శ్రోతలకు అందే పదాలను ఉపయోగించు. [8]Edith Deen, *All the Women of the Bible* (New York: Harper Publishing Co., 1955), 10. [9]ఒక పురుషుడు తన యింటివారి మీద అధికారం చెలామణి చేయవచ్చు బలవంతపెట్టి, ఆలాటిది నాయకత్వమనబడదు; అది నియంతృత్వం. [10]తరువాత మెయిన్ పాయింటు ఆరంభంలో ఈ వచనం మీద కామెంట్స్ చూడు.

[11]KJV చూడు. [12]“మీ అలంకారం వెలుపటిది మాత్రమే అయ్యుండక” అని NASB ఆరంభ ప్రతుల్లో ఉంది. [13]ఆదికాండము 12:11 (KJV). [14]Deen, 10-11. [15]శారా అబ్రాహాముకంటె 10 సంవత్సరాలు చిన్నది (ఆదికాండము 17:17). అబ్రాహాము హారానును విడిచినప్పుడు 75 ఏండ్లవాడు (ఆదికాండము 12:4); అప్పుడు శారాకు 65 ఏండ్లు ఉంటాయి. కొంత కాలం తరువాత, వారు ఐగుప్తుకు వెళ్లారు, అప్పుడు ఫరో శారాను తన యింటిలోనికి తీసికొన్నాడు ఆమె సౌందర్యాన్ని బట్టి (ఆదికాండము 12:11, 14, 15). అప్పటికి ఆమెకు ఎక్కువలేకపోయినా, 70 ఏండ్లు ఉంటాయి. దాదాపు 90 సంవత్సరాల ప్రాయంలో (20:2) అదేలాటి సంఘటన సంభవించింది. అబీమెలెకు శారాను తన యింట చేర్చుకున్నాడు. [16]కొన్ని స్థలాలలో “సౌందర్య కళాశాలలుంటాయి.” అక్కడ పురుషులు, స్త్రీలు హెయిర్ డ్రస్సర్స్, కాస్మిటాలజిస్స్‌గా తర్ఫీదు పొందుతారు. అక్కడ స్త్రీలు సౌందర్యవతులుగా తయారు చేయబడతారు. దేవుని “అందాల కాలేజి” 1 పేతురు

3:3–5లో ఉంది [17]KJVలో “are not afraid with any amazement” అని ఉంది. దీన్ని సామెతలు 3:25తో పోల్చి చూడు. [18]కొన్ని చోట్ల లోకంలో “cosmetic surgery” చేస్తారు. [19]కొన్ని చర్చనీయాంశాలు తిరిగి చెప్పబడతాయని నోట్ 2 అంది. అవసరం లేకుండ ఏదీ తిరిగి చెప్పబడదు. గౌరవం యొక్క అవసరతను నేను చూచాను. ఈ పరంపరకు నీవు ఉన్న సందర్భానికి ఉపయోగించేటప్పుడు, నీవు ఉన్న సమాజానికి ఏది అవసరమో దానిని ప్రార్థనాపూర్వకంగా ఆలోచించి పాఠాన్ని తగిన రీతిలో మార్చుకోవచ్చు. [20]“Dwell with them according to knowledge” అని KJV అంది. భర్తలు *సాధారణంగా* తమ భార్యలను ఎరగాలి. (మరొక మాటలో స్త్రీ యొక్క సాధారణమైన అవసరతను తెలుసుకొనుము) మరియు ప్రత్యేకించి (భార్య యొక్క వ్యక్తిగతమైన అవసరతను ఎరిగియుండు). పూర్తిగా మనమెన్నడు మన భార్యలను ఎరుగలేకపోవచ్చు, అయినా ప్రయత్నించాలి!

[21]6 వచనాలు భార్యలపై కామెంట్ చేసి, 1వ వచనాన్ని భర్తలను హెచ్చరించడానికి పేతురు ఎందుకు వినియోగించాడో కొందరు ఆశ్చర్యపోయారు. “భర్తలు తమ భార్యలతో సర్దుకుపోగలిగే దానికంటె భార్యలు తమ భర్తలతో సర్దుకుపోవడం ఆరు రెట్లు కష్టం” అని ఒక వ్యక్తి తమాషాగా అన్నాడు. అసలైన జవాబు సింపుల్: ఈ భాగంలో క్రైస్తవ స్త్రీలు క్రైస్తవేతరులైన భర్తలతో కాపురం చేయడం గూర్చి పేతురు మాట్లాడుతున్నాడు (1–6 వచనాలు). కేవలం భార్యలకే బాధ్యతలున్నాయనే భావాన్ని అతడు చూపదలచుకోలేదు. అందువలన చిన్న నోటును పేతురు వదిలాడు (7 వ.) భర్తలకు కూడ బాధ్యతలున్నాయని చెప్పడానికి. [22]ఇది సాధారణంగా అంగీకరింపబడే జీవిత వాస్తవం. నీవు నివసిస్తున్న ప్రాంతంలోని వారికి సరిపోయే గ్రహించగల ఉదాహరణను ఉపయోగించు. ఉదాహరణకు, నీవు నివసిస్తున్న ప్రాంతములో జనులు Golf ఆటను ఆడుతున్నయెడల పురుషులు బంతివేయవలసిన స్థలముకంటె, స్త్రీలు బంతివేయవలసిన స్థలం దగ్గరగా ఉంటుంది. మరియు బలహీనము అనే పదం బలాన్ని సూచించేదిగా ఉంటుంది కాని, వారి స్టామినానీ సూచించదు. పురుషునికంటె స్త్రీ దీర్ఘకాలం పని చేయవచ్చు, మరియు పురుషునికంటె స్త్రీ దీర్ఘకాలం జీవించుననేది సామాన్యమైన సూత్రం. [23]చనిపోయే సమయానికి ఆమె వయస్సు ఎంతో చెప్పబడిన బైబిలు స్త్రీ శారా ఒక్కతే. [24]“Makeover” అనే పదం యు. ఎస్‌లో యిటీవల ప్రజాభిమానాన్ని పొందింది. సాధారణంగా స్త్రీలు పొందే అలంకారానికి సబంధించిన సలహాని సూచిస్తుంది. అయితే నీ శ్రోతలకు యిది పరిచయమైనదైతే, కొంతమందికి ఆత్మ సంబంధమైన “makeover” యొక్క అవసరతను తెలుపు.

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

Mother’s Day మరియు యితర ప్రత్యేకమైన సందర్భాలకు ఈ ప్రసంగం తగినదైయుంటుంది. “శారా కుమార్తెలకు వందనాలు” అని ఈ పేరును మార్చుకోవచ్చు.